క్లుప్తంగా

పీరీల ఊరేగింపు



పీరీలను ఊరేగిస్తున్న భక్తులు

వాజేడు: మొహర్రం పండుగ సందర్భంగా శనివారం మండల పరిధిలోని పేరూరు గ్రామంలో చావడి వద్ద నిలిపిన పీరీలను పలు గ్రామాల్లో ఊరేగింపుగా తీసుకువెళ్లారు. గ్రామస్తులు పీరీలకు నీటిని ఆరబోసి మొక్కులు చెల్లించుకున్నారు.

మేనేజర్‌ను కలిసిన నాయకులు

ములుగు రూరల్: మండల పరిధిలోని జంగాలపల్లి యూనియన్ బ్యాంక్‌కు నూతనంగా వచ్చిన మేనేజర్ ప్రసాద్‌ను శనివారం మండల రైతు సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువా కప్పి సన్మానించారు. అనంతరం రైతు సంఘం నాయకుడు గుండెల రవి మాట్లాడుతూ.. బ్యాంక్ పరిధిలోని గ్రామాల రైతులకు స్కేలాఫ్‌ప్కారం రుణాలు, గతంలో ఇచ్చిన విధంగానే పంట రుణాలు ఇవ్వాలన్నారు. వెంకటేశ్వర్లు, కృష్ణమూర్తి, శ్రీనివాస్, సునీల్ ఉన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి



వంటలను పరిశీలిస్తున్న తహసీల్దార్ గిరిబాబు

వెంకటాపురం(ఎం): విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని తహసీల్దార్ గిరిబాబు అన్నారు. శనివారం మండలంలోని రామంజాపూర్ గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలను ఆయన సందర్శించారు. విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరు పట్టికలను, పాఠశాల పరిసరాలు, విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు ఎలాంటి సమస్యలు ఎదురుకాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. విద్యార్థులపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే శాఖపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ విజేందర్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాఠశాల తనిఖీ..

కన్నాయిగూడెం: ఐలాపుర్‌లోని ఆశ్రమ పాఠశాలను తహసీల్దార్ సర్వర్ శనివారం తనిఖీ చేశారు. పాఠశాల మౌలిక వసతులను పరిశీలించారు. నాణ్యమైన భోజనం అందించాలని, మెనూ పాటించాలని తెలిపారు .

ఒకరికి గాయాలు

ములుగు రూరల్: రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలైన సంఘటన జీవింతరావుపల్లి రోడ్డులో శనివారం రాత్రి చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. జిల్లాకేంద్రం నుంచి బండారుపల్లి రోడ్డు వైపు రోడ్డు విస్తర్ణ పనులు కొనసాగుతున్నాయి. మంగపేట మండలం కోమటిపల్లికి చెందిన భూక్య రఘు ద్విచక్రవాహనంపై జీవింతరావుపల్లికి బంధువుల ఇంటికి వెళ్తున్న క్రమంలో రోడ్డుపై పోసి ఉన్న కంకర కుప్పను గమనించకుండా ఢివైడర్‌ను ఢీ కొట్టాడు. రఘు ద్విచక్రవాహనంపై నుంచి పడి గాయాలపాల్పయ్యాడు. స్థానికులు చికిత్స నిమిత్తం ములుగు ఆస్పత్రికి తరలించారు.

పరామర్శ

ములుగు రూరల్: ములుగు మున్సిపాలిటీ పరిధి పాల్‌సాబ్‌పల్లి గ్రామానికి చెందిన కొంతాల రాంరెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబాన్ని గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ బానోత్ రవిచందర్ పరామర్శించారు. మావురపు తిరుపతిరెడ్డి, గంద్రత్ జయాకర్ ఉన్నారు.

‘రాజీవ్ యువ వికాసం’ అందేనా?

- పూర్తయిన ఇంటర్వ్యూలు
- మంజూరు కాని యూనిట్లు
- ఎదురుచూస్తున్న నిరుద్యోగులు



ఎంపీడీఓ కార్యాలయంలో దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు చేస్తున్న అధికారులు(ఫైల్)

వెంకటాపురం(కె): రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువత కోసం ప్రవేశ పెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం లబ్ధిదారులకు అందేనా అని యువత ఆందోళన చెందుతున్నారు. ఈ పథకానికి అధికారులు మండల పరిషత్ కార్యాలయంలో ఇటర్వ్యూలు నిర్వహించి నెల రోజులు దాటుతున్నా నేటి వరకు లబ్ధిదారుల ఖాతాల్లో డబ్బులు పడకపోవటంతో లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. కాగా లబ్ధిదారుల ఎంపికకు ఇంటర్వ్యూలను బ్యాంక్ అధికారులు, ఎంపీడీఓలు చేసినప్పటికీ గ్రామాల వారిగా అధికార పార్టీ నాయకులు లిస్టులు తయారు చేసి పంపించినట్లుగా జోరుగా ప్రచారం సాగుతుంది. అధికారులు ప్రేక్షక పాత్ర తప్ప వారి జోక్యం పూర్తి స్థాయిలో లేకుండా చేశారని విమర్శలు వినిపిస్తున్నాయి.

మండలంలో 2006 దరఖాస్తులు

మండలంలోని 18 గ్రామ పంచాయతీల నుంచి 2006 మంది అభ్యర్థులు రాజీవ్ యువ వికాసం కోసం దరఖాస్తు చేసుకున్నారు. వివిధ రకాల వ్యాపారాలు నిర్వహించుకునేందకు గాను రూ.50 వేల నుంచి రూ.4 లక్షల వరకు యూనిట్‌కు చెల్లించనున్నారు. 60 నుంచి 80 శాతం వరకు సబ్సిడి వస్తుంది. మండలానికి దాదాపు 700 వరకు యూనిట్లు కేటాయింపు ఉంటుందని అంచనా. కాగా, రాజీవ్ యువ వికాసం దరఖాస్తులు తీసుకోవడంతో పాటు జాబితాను జిల్లాకు పంపించినా ఇంత వరకు మంజూరీపై అధికారిక ప్రకటన రాలేదు. దీంతో దరఖాస్తుదారులు యూనిట్ల మంజూరు కోసం పడిగాపులు కాస్తున్నారు.

యూనిట్లు మంజూరు చేయాలి



రాజీవ్ యువ వికాసం పథకం యూనిట్లను త్వరితగతిన మంజూరు చేయాలి. దరఖాస్తు చేసుకోని ఇంటర్వ్యూలు నిర్వహించి నేటి వరకు అధికారులు యూనిట్లను మంజూరు చేయలేదు. త్వరగా లబ్ధిదారులకు యూనిట్లు మంజూరు చేసి బ్యాంక్ ఖాతాల్లో డబ్బులు జమ చేయాలి.

- ముత్తినేని రాజు వెంకటాపురం

మార్గదర్శకాలు రాలేదు..



రాజీవ్ యువ వికాసం పథకం లబ్ధిదారుకు ఇంటర్వ్యూలు నిర్వహించాం. కాని ప్రభుత్వం నుంచి ఇంకా యూనిట్లు మంజూరు కాలేదు. ప్రభుత్వం నుంచి ఎలాంటి మార్గదర్శలు రాలేదు వచ్చిన వెంటనే అమలు చేస్తాం.

- రాజేంద్ర ప్రసాద్, ఎంపీడీఓ

మోటార్లకు కెపాసిటర్లు అమర్చుకోవాలి

- డీఈ నాగేశ్వర్‌రావు



రైతులతో మాట్లాడుతున్న డీఈ నాగేశ్వర్‌రావు

మంగపేట: మండలంలోని రైతులు వ్యవసాయ మోటార్లకు కెపాసిటర్లను అమర్చుకోవాలని ట్రాన్స్‌కో డివిజనల్ ఇంజనీర్ పుల్సం నాగేశ్వర్‌రావు అన్నారు. విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో మండలంలోని మల్లూరులో పొలంబాట కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులకు నాణ్యమైన నిరంతర విద్యుత్ సరఫరాను అందిస్తున్నామని, రైతుల సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న పొలంబాట కార్యక్రమం సత్ఫలితాలను ఇస్తుందన్నారు. కెపాసిటర్లను అమర్చుకోవడం వలన లోటట్వేజీ సమస్య ఉండటకుండా ఆయా ట్రాన్స్‌ఫార్మర్ల పరిధిలోని రైతులందరికీ సక్రమంగా విద్యుత్ సరఫరా జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమలలో లైన్ ఇన్‌స్పెక్టర్ రమణయ్య, ఏఎల్‌ఎం సాంబశివ, కాంట్రాక్టర్ ఆకరవి, రైతులు పాల్గొన్నారు.

పార్టీ కోసం పనిచేసిన వారికి పదవులు

- గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ రవిచందర్



మాట్లాడుతున్న రవిచందర్

ములుగు రూరల్: పార్టీ కోసం కట్టుబడి పనిచేసిన వారికి పదవులు దక్కుతాయని గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ బానోత్ రవిచందర్ అన్నారు. జిల్లాకేంద్రంలో శనివారం నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌గా ఎన్నికైన రేగ కల్యాణికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్టీ రిజర్వేషన్ కావడంతో ఏడు సంవత్సరాలుగా మార్కెట్ కమిటీ కార్యవర్గం లేకుండా కొనసాగిందని అన్నారు. రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి సీతక్క చొరవతో ములుగు మార్కెట్ కమిటీ నూతన కమిటీ నియమకం జరిగిందని అన్నారు. చట్ట ప్రకారం ఎస్టీ సామాజిక వర్గానికి మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి దక్కిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు చింతనిప్పుల భిక్షపతి, నల్లెల్ల భరత్‌కుమార్, జయాకర్, తిరుపతి, తిరుపతిరెడ్డి, అభినయ్, రవిందర్‌రెడ్డి, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు అడ్డుకోవద్దు



కాల్వపల్లిలో ధర్నా చేస్తున్న నాయకులు

ఎస్ఎస్‌తాడ్వాయి: గ్రామాన్ని అభివృద్ధికి చేయకున్నా పర్వాలేదు గాని అభివృద్ధి పనులను మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి అడ్డుకోవద్దని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. కాల్వపల్లిల్లో కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్లను రద్దు చేయాలని నాగజ్యోతి చేస్తున్న ప్రయత్నానికి నిరసనగా శనివారం మండలంలోని కాల్వపల్లిలో కాంగ్రెస్ నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రి సీతక్క గ్రామానికి 50 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసిందన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ అధికారంలో గ్రామానికి ఎన్ని డబుల్ బెడ్రూం ఇళ్లు కట్టించారో నాగజ్యోతి చెప్పాలన్నారు. కరోనా, వరదల సమయంలో గ్రామంలోని ఒక కుటుంబాన్ని కూడా పరామర్శించలేదన్నారు. బీఆర్ఎస్ నాయకులు పని కట్టుకుని మంత్రి సీతక్కపై అసత్యపు ఆరోపణలతో చిల్లర రాజకీయాలు చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

సర్వేను సమర్థవంతంగా నిర్వహించాలి

- తహసీల్దార్ జగదీశ్



బీఎల్‌ఓలతో తహసీల్దార్, ట్రైనింగ్ అధికారులు

ఏటూరునాగారం: ఓటర్ల సర్వేను బీఎల్‌ఓలు సమర్థవంతంగా నిర్వహించాలని తహసీల్దార్ జగదీశ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఐటీడీఏ సమావేశపు గదిలో బూత్ లెవల్ ఆఫీసర్లకు అవగాహన సదస్సును ఎన్నికల సంఘం మండల అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రైనింగ్ అధికారులు నితీష్, నాగరాజు మాట్లాడుతూ.. ఫామ్ 6, ఫామ్ 8 ఎలా నింపాలని, ఓటర్లకు నమోదు ఎలా చేసుకోవాలని వివరించాలన్నారు. ఓటర్ల జాబితాను సక్రమంగా ఉండేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో డీటీ రాహుల్, ఆర్ఐ కిరణ్‌కుమార్, బీఎల్‌ఓలు పాల్గొన్నారు.

పంట పరిహారం మాటలకే పరిమితం

- సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు వెంకట్‌రెడ్డి



మాట్లాడుతున్న వెంకట్‌రెడ్డి

గోవిందరావుపేట: పంట నష్టపరిహారం చెల్లింపులు నాయకుల మాటలకే పరిమితమని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు తుమ్మల వెంకట్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని పస్రాలో సీపీఎం ముఖ్య కార్యకర్తల సమావేశం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. జిల్లాలో గత ఏప్రిల్, మే నెలలో కురిసిన వడగండ్ల వానకు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఎకరాకు రూ.10వేలు చెల్లిస్తున్నట్లు నిధులు విడుదల చేసిందన్నారు. ఈ మేరకు జిల్లాకు 2,993 ఎకరాలకు రూ.5.72కోట్ల నిధులు మంజూరు కాగా నెల రోజులు కావస్తున్నా డబ్బులు ఇంతవరకు రైతులకు అందించలేదన్నారు. వెంటనే నష్టపరిహారం డబ్బులు రైతుల ఖాతాల్లో జమచేయాలని కోరారు. పొదిళ్ల చిట్టిబాబు, సోమ మల్లారెడ్డి, కడారి నాగరాజు, గొంది రాజేష్ పాల్గొన్నారు.

వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



వెంకటాపురం(కె): పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు



వాజేడు: వైద్య పరీక్షలు చేస్తున్న సిబ్బంది

- వైద్యాధికారి జ్యోతి

వెంకటాపురం(కె): సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారి జ్యోతి అన్నారు. శనివారం మండల పరిధిలోని ఆలుబాక, మరికాల గ్రామాల్లో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రతను పాటిస్తే ఆరోగ్యంగా ఉంటామని సూచించారు. అనంతరం గ్రామాల్లో నిల్వ ఉన్న నీటిని తొలగించారు. వైద్యాధికారులు పవన్, సిబ్బంది యాకమ్మ, సత్యనారాయణ ఉన్నారు.

కొంగాలలో ఇంటింటి సర్వే

వాజేడు: మండల పరిధిలోని కొంగాల గ్రామంలో వాజేడు వైద్యాధికారి కొమరం మహేందర్ ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్య సిబ్బంది శనివారం ఇంటింటి సర్వే నిర్వహించారు. ప్రత్యేకంగా జ్వరాలపై ఆరా తీయడంతో పాటు కొందరి నుంచి రక్త పూతలను సేకరించారు. ఇంటి పరిసరాల్లో టైర్లు, ఇతర వస్తువులలో ఉన్న నీటిని పార బోయడంతో పాటు నీరు నిల్వ ఉన్న చోట టీమోఫాస్ మందును పోశారు. హెల్త్ సూపర్ వైజర్ కోటిరెడ్డి, చాయాదేవి, శేఖర్, ఆశవర్కర్లు తదితరులు ఉన్నారు.

సేవ చేస్తేనే ప్రజల్లో గుర్తింపు



రసూల్‌బీని సన్మానిస్తున్న పోస్టల్ సిబ్బంది

ఏటూరునాగారం: సేవ చేస్తేనే ప్రజల్లో గుర్తింపు వస్తుందని పోస్టల్‌శాఖ జిల్లా ఇన్‌స్పెక్టర్ దయానంద్ అన్నారు. శనివారం మండలంలోని షాపెల్లి గ్రామంలో బ్రాంచ్ పోస్ట్‌మాస్టర్‌గా పనిచేస్తూ పదవీ విరమణ పొందిన షేక్ రసూల్‌బీని ఇన్‌స్పెక్టర్ దయానంద్, పోస్టుమాస్టర్ రాయల గోపి ఆధ్వర్యంలో తోటి పోస్టల్‌శాఖ సిబ్బంది ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మెయిల్ ఓవర్సిల్ గౌసియా బేగం, పోస్ట్‌మ్యాన్ ముఖేష్, నరేష్, పాపారావు, వహీద్, సత్యనారాయణ, హైమాద్, సాయి, విష్ణు, రాజు, విజయ్, శంకర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

సన్మానం



శైలజను సన్మానిస్తున్న వైద్యుల బృందం

గోవిందరావుపేట: ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చుంచుపల్లిలో నర్స్‌గా పని చేసిన శైలజ శనివారం పదవీ విరమణ పొందారు. దీంతో మండల కేంద్రంలోని కమ్మ సంఘం ఫంక్షన్ హాలులో చుంచుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ యమునా అధ్యక్షతన పదవీ విరమణ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించగా ముఖ్య అతిథిగా జిల్లా ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ గోపాల్‌రావు హాజరై శైలజను సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు చంద్రకాంత్, శ్రీకాంత్, రణధీర్, పవన్ కుమార్, వాణి శ్రీ, ఫయాజ్ మొయినుద్దీన్, ప్రసాద్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

కూలిన గైడ్‌వాల్ పరిశీలన



కూలిన గైడ్‌వాల్‌ను పరిశీలిస్తున్న అధికారులు

మంగపేట: మండల కేంద్రంలోని పాతసినిమాహాల్ వీధిలోని వడ్డెరకాలనీ వద్ద గౌరారంవాగు ఒడ్డు వెంట రెండు సంవత్సరాల క్రితం కూలిన గైడ్‌వాల్ ప్రాంతాన్ని తహసీల్దార్ రవీందర్, మండల స్పెషలాఫీసర్ సిద్దార్థ్‌రెడ్డి శనివారం పరిశీలించారు. గౌరారంవాగు భారీగా ప్రవహిస్తే గౌడ్‌వాల్ కూలిన ప్రదేశం నుంచి వరదనీరు పక్కనే ఉన్న వడ్డెర కాలనీలోకి నీరు వచ్చే ప్రమాదం ఉందని కాలనీవాసులు అధికారులకు తెలిపారు. గత రెండేళ్ల క్రితం భారీ వరదల కారణంగా కాలనీ మొత్తం నీట మునిగిందని వాపోయారు. మళ్లీ అలాంటి పరిస్థితి రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరారు. స్పందించిన అధికారులు గైడ్‌వాల్ మరమ్మతులు చేపట్టేందుకు ఇరిగేషన్ అధికారులు అంచనా నివేదిక తయారు చేసి ప్రభుత్వానికి పంపించారని ప్రస్తుతం వరద నీరు రాకుండా ఉండేందుకు ఇసుక బస్తాలను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. పంచాయతీ కార్యదర్శి సురేష్, నాయకులు మల్లయ్య, హుస్సేన్, కాలనీ వాసులు ఉన్నారు.

రోడ్డుకు మరమ్మతులు చేయించాలని వినతి



వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్తులు

వెంకటాపురం(కె): మండల కేంద్రంలోని శివాలయం వీధలోని రోడ్డుకు మరమ్మతు చేయించాలని కోరుతూ శివాలయం కాలనీ ప్రజలు తహసీల్దార్ వేణుగోపాల్‌కు శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రోడ్డు గుంతలమయంగా ఉండడంతో పాటు మురుగు నిల్వ ఉంటుందని అన్నారు. ఇళ్ల మధ్యలో నీరు నిల్వ ఉండడంతో దుర్వాసన వస్తుందని తెలిపారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో గ్రామస్తులు రమేష్, సతీష ప్రసాద్, నర్సింహారావు, రమణ, తదితరులు ఉన్నారు.

ఐలాపూర్‌కు వెళ్లాలంటే తప్పని తిప్పలు



వాగు దాటుతూ ఇబ్బంది పడుతున్న ప్రధానోపాధ్యాయుడు వంశీ

కన్నాయిగూడెం: మండలంలోని అటవీ గ్రామాల ప్రజలకు వర్షాకాలం వచ్చిందంటే రవాణ కష్టాలు తప్పడం లేదు. చిన్నపాటి వర్షాలకే మండంలోని ఐలాపూర్ గ్రామాలనికి వెళ్లాలంటే గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు. గ్రామంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలకు కురగాయల కోసం శనివారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఏటూరునాగారం వచ్చి సరకులు తీసుకోని బుట్టాయిగూడెం, సర్వాయి నుంచి అడవీ మార్గంలో బురదలో దిచక్రవాహనాన్ని తోసుకుంటూ, వాగులు దాటుకుంటు ప్రయాణం చేశారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు



రేగొండ: లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

రేగొండ/చిట్యాల: పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని, చిట్యాలలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాల్లో, రేగొండలోని రైతువేదికలో లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం సహాయనిధి ద్వారా పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతుందన్నారు. పేద ప్రజలను ఆర్థికంగా ఆదుకునేందుకు ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్వేత, ఎంపీడీఓ వెంకటేశ్వరరావు, భూపాలపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కిష్టయ్య, పీఏసీఎస్ చైర్మన్ నడిపల్లి వెంకటేశ్వరరావు, మండల అధ్యక్షుడు నర్సయ్య, నాయకులు పున్నం రవి, సూదన బోయిన ఓంప్రకాష్, అప్పం కిషన్, గండి తిరుపతి, వీరబ్రహ్మం, బొజ్జం రవి, విజేందర్, ఏనుగు రవిందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సహకార రంగాల్లో యువతకు ఉపాధి

సహకార రంగాల్లో యువతకు శిక్షణతో పాటు, ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శనివారం అంతర్జాతీయ సహకార సంవత్సరం 2025 వేడుకల్లో భాగంగా రేగొండ పీఏసీఎస్ కార్యాలయం ఆవరణలో, చిట్యాలలోని డీసీసీ బ్యాంకు ఆవరణలో ఎమ్మెల్యే మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సహకార సంఘాలు రుణ కల్పన, ఎరువుల సరఫరా, మార్కెటింగ్‌తో పాటు పలు సేవలు రైతులకు అందిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి మాలోతు వాల్యా నాయక్, పీఏసీఎస్ చైర్మన్ నడిపల్లి వెంకటేశ్వరరావు, భూపాలపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కిష్టయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సయ్య, చిట్యాల తహసీల్దార్ షేక్ ఇమామ్ బాబా, ఎంపీడీఓ జయశ్రీ, రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవిసత్యం, వైస్ చైర్మన్ రఫీ, మండల పార్టీ అధ్యక్షుడు గూట్ల తిరుపతి, మాజీ జెడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ముకిరాల మధువంశీకృష్ణ, నాయకులు రాయకోంరు, లక్ష్మన్, శ్రీనివాస్, కిష్టయ్య, రవీందర్ పాల్గొన్నారు.

అశోక్‌పై చర్య తీసుకోవాలి



ఎస్పీకి ఫిర్యాదు చేస్తున్న మహేశ్

ములుగు రూరల్: కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్‌పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు కోగిల మహేశ్ అన్నారు. ఈ మేరకు శనివారం ఎస్పీ శబరీశ్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మహేశ్ మాట్లాడుతూ.. అశోక్ కొంత కాలంగా సభలు, సమావేశాలలో, సోషల్ మిడియా గ్రూప్‌ల్లో పార్టీ కార్యకర్తలను రెచ్చగొట్టె విధంగా పోస్టులు పెడుతున్నారని ఆధారాలతో ఫిర్యాదు చేశామని అన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా ఉన్నాయని చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని అన్నారు. బొమ్మినేని సురేష్‌రెడ్డి, దేవేందర్ ఉన్నారు.